1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

THE POWER OF IRK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednessday 26 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

గత ఆరేళ్ల బీజేపీ పాలనలో అసోం రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రెట్టింపు అయింది

- తూర్పు, ఈశాన్య ప్రాంతాలు దేశం భవిష్యత్తులో కొత్త ప్రయాణానికి శ్రీకారం
- ఇక 2018లో అడ్వాంటేజ్ అసోం సదస్సు నిర్వహించారు
- దేశ పురోగతికి అసోం రాష్ట్ర సహకారం క్రమక్రమంగా పెరుగుతోంది
- అసోం బిజినెస్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది

మేం కాదు.. ప్రజలు



- ప్రతి హామీని అమలు చేసి తీరుతాం
- పథకాల అమలుపై సీఎం కీలక ప్రకటన..
- తల్లికి వందనం పథకం మే నెలలో అమలు చేస్తాం
- ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచాం
- ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నాం,
- పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ
- గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం
- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం.

అమరావతి

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. " వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారు. "త్వరలో రైతు భరోసా అమలు చేస్తాం. రైతు భరోసా కింద కేంద్రం, రాష్ట్రం కలిసి రూ.20వేలు ఇస్తాం. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకురూ.20వేలు అందిస్తాం. ఇచ్చిన హామీ మేరకు - మిగతా3లో

ఎన్ని ఇబ్బందులు వచ్చినా కలిసే ఉంటాం

- "ఎన్డీయే సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు
- వైకాపా నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం
- మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం.
- అసెంబ్లీలో వైకాపా విధ్వంసం చూస్తే.. వివేకా హత్య గుర్తొచ్చింది: పవన్
- "వైకాపా నేతలు గొడవలు, బూతులకు పర్యాయ పదంగా మారిపోయారు
- ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది.
- అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి

అమరావతి:

అసెంబ్లీలో వైకాపా నేతల విధ్వంసం చూస్తే.. వివేకా హత్య గుర్తొచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగిస్తుంటే వైకాపా నేతలు అలా ప్రవర్తించవచ్చా అని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా పవన్ మాట్లాడారు. "వైకాపా నేతలు గొడవలు, బూతులకు పర్యాయ పదంగా మారిపోయారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది. - మిగతా3లో

2 రోజుల్లోనే రూ. 30 కోట్ల పెట్టుబడులు

- కేంద్ర హోమంత్రి అమిత్ షా ప్రశంసలు
- ఒకప్పుడు మధ్యప్రదేశ్‌ను అనారోగ్య రాష్ట్రాలలో ఒకటిగా లెక్కించారు.
- ఇప్పుడు విద్యుత్, రోడ్లు, నీటి పరంగా ఎంపీ ఎంతో అభివృద్ధి చెందింది
- గత 20 ఏళ్లలో 5 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించబడ్డాయి
- రాష్ట్రం 25 శాతం పత్తిని కూడా ఉత్పత్తి చేస్తుంది

ఆకర్షణీయమైన పెట్టుబడులకు

గమ్యస్థానం ఏపీ

- కేంద్ర కేబినెట్ కార్యదర్శి సోమనాధన్‌తో సిఎస్
- కంప్లయెన్స్ భారాన్ని తగ్గించేందుకు డీరెగ్యులేషన్ సెల్ కు తగిన తోడ్పాటును అందించేందుకు పలువురు కార్యదర్శులతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్సు కమిటీ
- ఈకమిటీలో సభ్యులైన కార్యదర్శులు మార్చి నుండి రాష్ట్రాల్లో పర్యటన
- సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను కేంద్రం స్వాగతిస్తుంది

అమరావతి

సులభతర వాణిజ్య విధానం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) పై మంగళవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి డా.టివి సోమనాధన్ సిఎస్ లతో వీడియో సమావేశం నిర్వహించారు. గత ఏడాది డిసెంబర్ 13-15 తేదీల్లో ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన ప్రధాన కార్యదర్శుల జాతీయ సమావేశంలో సులభతర వాణిజ్య విధానానికి సంబంధించి నిబంధనలు, విధానాలను - మిగతా3లో

ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఇండియా ఫస్ట్!

యాక్సెస్ నౌ నివేదికలో వెల్లడి

సైనిక దేశాల్లో మయన్మార్ టాప్

అరగంటలో 350 కిలోమీటర్ల జర్నీ!

- హైపర్‌లూప్ అనేది అత్యంత అధునాతనమైన రవాణా వ్యవస్థ
- గంటకు వెయ్యి కిలోమీటర్ల ప్రయాణం ఈ రవాణా వ్యవస్థ లక్ష్యం
- సుదుర గమ్యాలను నిమిషాల వ్యవధిలో చేరుకునేలా చేయడమే దీని ఉద్దేశం.
- ఐఐటీ మద్రాస్ ఆలోచనతో భారత తొలి హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ సిద్ధమైంది.

నయవంచన ఎక్కువ కాలం సాగదు

- పళనిస్వామిపై పన్నీర్ సెల్వం ఫైర్
- రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారు
- ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారు
- ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుంది

వల్లభనేని వంశీకి 20 ప్రశ్నలు..

విజయవాడ:

సత్యవర్ధన్‌ను అపహరించిన కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత వల్లభనేని వంశీ ని కస్టడీకి తీసుకున్న పోలీసులు మొదటి రోజు రెండున్నర గంటలపాటు విచారించారు. కిడ్నాప్ కేసులో పలు ఆధారాలను వంశీ ముందు ఉంచిన పోలీసులు.. 20కి పైగా ప్రశ్నలు సంధించినట్టు సమాచారం. కీలక ప్రశ్నలకు తనకు ఏమీ తెలియదని చెప్పిన వంశీ.. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసుకు, తనకు ఏం సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ ఆధారంగా.. - మిగతా3లో

వాస్తవాలకు విరుద్ధంగా

గవర్నర్ ప్రసంగం

- మంత్రి నారా లోకేష్‌పై బొత్స ఆగ్రహం
- అమ్మ ఒడి, రైతు భరోసా ఎగ్గొట్టడం సుపరిపాలన అవుతుందా.?"
- గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశలేదు .. మీడియాతో బొత్స
- ప్రజా వ్యతిరేక, ప్రజలకు మేలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉంది.

అమరావతి:

గవర్నర్ ప్రసంగంపై చర్చలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ సభ్యుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఎమ్మెల్సీ వరుద కళ్యాణి ప్రసంగాన్నిఅడ్డుకునేందుకు మంత్రులు ప్రయత్నించారు. ఆమె ప్రసంగాన్ని మంత్రి నారా లోకేష్ అడ్డుకున్నారు. నాలుగు లక్షల ఉద్యోగాలు చెప్పలేదంటూ మంత్రి నారా లోకేష్ వాదించారు. గవర్నర్ ప్రసంగంలో కల్పించినట్టు రాశారని వరుదు కళ్యాణి అన్నారు. తాము ఇంగ్లీష్ స్పీచ్‌లో ఉన్నదే చెప్తామంటూ మంత్రి లోకేష్ వితండ వాదం చేశారు. మంత్రులు మాటిమాటికీ అడ్డు తగలడంపై విపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రుల తీరుపై బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఉద్యోగాలు ఇచ్చేశాం అని ఎలా చెప్తారంటూ బొత్స అభ్యంతరం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం టీడీపీ, జనసేన పై ఆధారపడి ఉన్నా ప్రత్యేక హోదా సాధించలేదన్న వరుదు కళ్యాణి వ్యాఖ్యల పట్ల మంత్రి - మిగతా3లో

ఎన్ని ఇబ్బందులు వచ్చినా కలిసే ఉంటాం..

-మొదటిపేజీ తరువాయి

ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైకాపా నేతలు .. గవర్నర్‌గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా?

నిన్న సభలో గొడవ జరుగుతుంటే.. వైకాపా విధ్వంస విధానాలు గుర్తొచ్చాయి. ప్రజావేదిక కూల్చివేసిన తీరు, 200 పైచిలుకు ఆలయాలు కూల్చివేత, డాక్టర్ సుధాకర్ చనిపోయిన విధానం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు, సుప్రీంకోర్టు జడ్జిపై లేఖ రాయడం, హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో విమర్శలు చేయడం, పత్రికాధిపతులపై దాడులు, మడ అడవుల విధ్వంసం, చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టిన విధానం, అమరావతి రైతులను రక్తం వచ్చేట్టు కొట్టి, కేసులు పెట్టిన తీరు, తిరుపతి కల్తీ లడ్డూ ఘటనలు గుర్తొచ్చాయి. అసెంబ్లీలోనే ఈ స్థాయిలో ప్రవర్తిస్తే.. బయట కూడా ఇలాంటి గొడవలే జరుగుతాయి. ఇది మారాలి అని ప్రజలకు

చెబితే.. మనల్ని అత్యధిక మెజార్టీతో ఇక్కడ కూర్చోబెట్టారు" అని పవన్ అన్నారు.

ఎన్ని ఇబ్బందులు వచ్చినా కలిసే ఉంటాం..

"ఎన్డీయే సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. వైకాపా నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం. మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం. గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది. వారి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయి. ఒకే రోజు 13,326 గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 1800 కి.మీ సీసీ రోడ్లు వేసింది. మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4వేల కి.మీకు పైగా సీసీ రోడ్లు వేశాం. 22వేలకు పైగా గోకులాలు నిర్మించాం. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేసింది. వైకాపా హయాంలో అటవీశాఖమంత్రి 77 ఎకరాల అటవీభూమి ఆక్రమించారు. రాష్ట్రంలో ఎర్రచందనం కొట్టి తరలిస్తుంటే కర్ణాటక అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆ ఎర్రచందనం వేలం వేస్తే కర్ణాటకకు రూ.185 కోట్ల ఆదాయం వచ్చింది. సీఎం కృషి వల్లే విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకున్నాం. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో షేర్లు వేసేందుకు సిద్ధపడింది.

సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం నిలబడి ఉన్నాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. 15ఏళ్ల పాటు ఎన్డీయే కూటమి అధికారంలో ఉంటుంది. మేం కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్టే. మమ్మల్ని అగౌరవ పరిచేలా మాట్లాడినా కలిసే ఉంటాం. గవర్నర్ గారికి గౌరవం ఇవ్వని పార్టీ ఈ సభలోకి రాకూడదు" అని పవన్ అన్నారు.

ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు

-మొదటిపేజీ తరువాయి

16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే.. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం"

"గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ-4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం"అని సీఎం ప్రకటించారు.

అసెంబ్లీ వేదికగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు.

రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను



పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు.

వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు.

డీఎస్సీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందన్నారు. కేందమే సాయం చేసి ఉండకపోతే.. మనకు మరిన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని చెప్పారు. గతంలో కౌరవ సభ.. ఇప్పుడు గౌరవ సభ అంటూ సీఎం చంద్రబాబు అభివర్ణించారు. అసెంబ్లీ అంటే దేవాలయంతో సమానమని తెలిపారు. అసెంబ్లీలో సోమవారం జరిగిన పరిణామాలు ఒక చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననే వ్యక్తిని.. తన రాజకీయ జీవితంలో చూడటం ఇదే తొలిసారిని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు.

ప్రతిపక్ష హోదా డిమాండ్ ఏ విధంగా సబబు అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతిపక్ష హోదా మేం ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మా స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలవ లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కూటమిగా ఏర్పాడ్డామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం మూసివేశారని గుర్తు చేశారు. కానీ తాము 204 అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించామన్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. అలాగే హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. పెన్షన్లను రూ.4 వేలకు పెంచామని.. అదే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత వైసీపీ పాలనలో గ్రోత్ రేట్ ఎలా తగ్గిందో పైడ్స్‌తో సోదాహరణగా సీఎం చంద్రబాబు వివరించారు. 2024-25లో 12.94 శాతం గ్రోత్ వచ్చిందన్నారు. వైసీపీకి ఎన్డీఏకు ఓ ఏడాది సంపదలో తేడా రూ. 62 వేల కోట్లని ఆయన పేర్కొన్నారు. రూ. 9,54,576 కోట్లు అప్పులు పెట్టారని తెలిపారు. గ్రోత్ రేట్‌ను డబుల్ చేయగలిగితే.. నాలుగున్నర రెట్ల ఆదాయం పెరుగుతోందని చెప్పారు. దేశంలో అత్యధికంగా తలసరి ఆదాయం ఎక్కడా అంటే తెలంగాణలో అని తేలిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

వాస్తవాలకు విరుద్ధంగా గవర్నర్ ప్రసంగం

-మొదటిపేజీ తరువాయి

నారా లోకేష్ మళ్లీ అభ్యంతరం తెలిపారు.

మేం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇచ్చాం.. మా మీద కేంద్ర ప్రభుత్వం ఆధారపడిందని ఏనాడూ అనలేదంటూ మంత్రి లోకేష్ చెప్పుకొచ్చారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కేంద్రంలో ఉన్నది వీళ్ల ఉమ్మడి ప్రభుత్వం కాదా..?. మా మీద ఆధారపడలేదని చెప్తారా..?. రాష్ట్ర ప్రయోజనాల కోసమన్నారు. అదే మా సభ్యురాలు చెప్తున్నది. 2014 నుండి 2019 మధ్యలో ప్యాకేజీ కోసం హోదాను వదిలేయలేదా..?" అంటూ విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

గవర్నర్ ప్రసంగం వాస్తవాలకు విరుద్ధంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. "చంద్రబాబు పాలన గొప్పలు చెప్పుకుంటున్నారు.. కానీ ఓటేసిన జనం చెప్పులతో కొట్టుకుంటున్నారు. తొమ్మిది నెలల్లో రైతులు, మహిళలు, పేదల జీవితాలు తలకిందులైపోయాయి. సూపర్ 6 పథకాలకు ఎగనామం పెట్టడం సుపరిపాలనా..?. ఉద్యోగులకు డీఏ, ఐ ఆర్, పీ ఆర్ సీ ఇవ్వకపోవడమే సుపరిపాలనా..?. అమ్మ ఒడి, రైతు భరోసా ఎగ్గొట్టడం సుపరిపాలన అవుతుందా.?" అంటూ వరుదు కళ్యాణి నిలదీశారు.

"రూ.15 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపారు. 60 శాతం నిత్యవసర వస్తువులు ధరలు పెంచారు. 4 లక్షలు ఉద్యోగాలు ఇచ్చేశాం అని చెప్పారు..ఎక్కడ ఇచ్చారు..? చూపించండి. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ జగన్ 6 నెలల్లో లక్షా 25 వేల ఉద్యోగాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం.. తొలి సంతకం పెట్టిన మెగా డీఎస్సీని కూడా పూర్తి చేయలేదు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కూడా ఇవ్వకుండా మోసం చేశారు. టీడీపీ పై ఆధారపడ్డ కేంద్ర ప్రభుత్వం ఉన్నా ప్రత్యేక హోదాను సాధించలేదు" అని

వరుదు కళ్యాణి దుయ్యబట్టారు.

గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశలేదు .. మీడియాతో బొత్స

గవర్నర్ ప్రసంగంలో దశ లేదు.. దిశలేదు.. ఓ క్లారిటీ లేదని విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో బొత్స మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చాలా శ్రమించి ప్రసంగం కొనసాగించారు. ఆయన ప్రసంగంలో దశలేదు.. దిశలేదు. ఓ క్లారిటీ లేదు. సుప్రీంకోర్టు జడ్జీగా పనిచేసిన వ్యక్తితో అబద్దాలు, అసత్యాలు చెప్పించారు.

19 మంది వీసీలతో బలవంతంగా రాజీనామాలు చేయించారు. వీసీలు తమ రాజీనామాల లేఖలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ నుండి ఫోన్స్ వచ్చాయని, అందుకే రాజీనామా చేశామని పేర్కొన్నారు. వీసీలు రాజీనామాలపై కమిటీ వేయాలని డిమాండ్ చేశాం.. వేస్తామన్నారు. తర్వాత మాట మార్చారు. 19 మంది వీసీల రాజీనామా లేఖల్ని బయట పెట్టాలి. ఒకేసారి అంతమంది వీసీలు ఎందుకు రాజీనామా చేశారో చెప్పాలి. ప్రభుత్వాలు వస్తుంటాయి.. మారుతుంటాయి. అది వ్యవస్థ.. దాన్ని మార్చితే ఎలా? ప్రజా వ్యతిరేక, ప్రజలకు మేలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. సందర్భం, సమయం కానీ అంశాలు సభలో మాట్లాడం సమంజసం కాదు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతున్నారు. మంత్రి లోకేష్ ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదు. గ్రూప్ 2 మెయిన్స్‌పై లోకేష్ ట్వీట్ చేశారు.. మేం మా అభిప్రాయం చెప్పాం. వాకౌట్ చేయడానికి రెండు కారణాలు.ప్రసంగంలో దశ ,దిశ లేదు. గవర్నర్‌తో విధ్వంసం అనే మాట మాట్లాడించొచ్చా? మాట్లాడిన దాంట్లో కూడా అద్భుతాలు ఉన్నాయా అంటే అది లేదు.2047కి సూపర్ టెండర్ అంట..అంటే సూపర్ సిక్స్ పోయిందా?' అని ప్రశ్నించారు అందుకోసమే అసెంబ్లీకి రాలేదు.. బొత్స సత్యనారాయణ షాకింగ్ కామెంట్స్

అమరావతి: అసెంబ్లీ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం సత్యదూరంగా ఉందని మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత బొత్స సత్యనారాయణ అన్నారు. గవర్నర్ ప్రసంగంలో క్లారిటీ లేదన్నారు. . గత ప్రభుత్వం చేసిన విధ్వంసం అంటూ గవర్నర్ ప్రసంగించడం కరెక్ట్ కాదని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 21 యూనివర్సీటీ వీసీలలో 19 మందిని రాజీనామా చేయించారని అన్నారు. కూటమి ప్రభుత్వం బలవంతంగా వీసీలను రాజీనామా చేయించిందని మండిపడ్డారు. వీసీల రాజీనామాపై విచారణ జరిపించాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. సందర్భం కాని అంశాలను మంత్రి నారా లోకేష్ సభలో మాట్లాడుతున్నారని చెప్పారు. వైసీపీ నేతలను బెదిరించే విధంగా లోకేష్ మాట్లాడుతున్నారని బొత్స సత్యనారాయణ ఫైర్ అయ్యారు. ఆ బెదిరింపులకు భయపడేది లేదు.. అవసరమైతే విచారణ చేసుకోవాలని బొత్స సత్యనారాయణ సవాల్ విసిరారు. గ్రూప్ 2 పరీక్షల్లో కూటమి ప్రభుత్వం అభ్యర్థులను మభ్యపెట్టిందని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ అవగాహన లేదని.. ఆవేశంతో మాట్లాడి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు. పవన్ కల్యాణ్ అపోజిషన్‌లో ఉంటానంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. తాము పదవులను కాపాడుకోవటానికి అసెంబ్లీకీ హాజరు కాలేదని స్పష్టం చేశారు. ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోటానికి అయినా తాము సిద్ధంగా ఉన్నామని బొత్స సత్యనారాయణ తెలిపారు.

ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానం ఏపీ

-మొదటిపేజీ తరువాయి

సంస్కరించడంలో, సరళీకరించడం లో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేబినెట్ సెక్రటేరియట్లో కార్యదర్శి స్థాయి కోఆర్డినేటింగ్ అధికారి నేతృత్వంలో డీరెగ్యులేషన్ సెల్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతేగాక కంప్లైయన్స్ తగ్గింపు మరియు డీరెగ్యులేషన్‌పై టాస్క్‌ఫోర్స్‌గా వ్యవహరిం చడానికి క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షతన కార్యదర్శుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈప్రక్రియలో భాగంగా కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ సిఎస్ లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ కంప్లయెన్స్ భారాన్ని తగ్గించేందుకు డీరెగ్యులేషన్ సెల్ కు తగిన తోడ్పాటును అందించేందుకు పలువురు కార్యదర్శులతో కూడిన ప్రత్యేక టాస్కుఫోర్సు కమిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈకమిటీలో సభ్యులైన కార్యదర్శులు మార్చి నుండి రాష్ట్రాల్లో పర్యటిస్తారని వారు పర్యటనకు వచ్చినపుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ఒక ఇంటరెక్టరీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిఎస్ లకు సూచించారు. సులభతర వాణిజ్యానికి సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను కేంద్రం స్వాగతిస్తుందని కేబినెట్ కార్యదర్శి సోమనాధన్ తెలిపారు. ఈవీడియో సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ సులభతర వాణిజ్య విధానంలో భాగంగా కంప్లైయన్స్ బర్డెన్ తగ్గించడం లేదా రెగ్యులేటరీ కంప్లైయన్స్ బర్డెన్‌ను తగ్గించడం కార్యక్రమం అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చురుగ్గా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రం ఇప్పటివరకు 60 కి పైగా నిబంధనలలో 632 సమ్మతిని తగ్గించిందని వివరించారు.ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంప్లెయెన్స్ బర్డెన్ తగ్గించే కార్యక్రమం కింద తిరిగి ఊపందుకోవడానికి కృషి జరుగుతోందని చెప్పారు.రాష్ట్రంలో ఈకార్యక్రమం అమలును పర్యవేక్షించడానికి సిఎస్ నేతృత్వంలో ఒక సాధికార కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.వివిధ విభాగాలు సమర్పించిన సమ్మతి తగ్గింపు ప్రతిపాదనలను కూడా ఈసాధికార కమిటీ సమీక్షించడంతో పాటు అందుకు తగినట్లుగా తగిన ఆదేశాలను జారీ చేస్తుంది చెప్పారు.

దేశంలో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపార సంస్కరణ కార్యాచరణ ప్రణాళిక. కార్యక్రమానికి ప్రాధాన్యతను ఇస్తోందని సిఎసి విజయానంద్ కేబినెట్ కార్యదర్శికి వివరించారు.2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 విభాగాలలో 60 కి పైగా భారమైన సమ్మతిని తగ్గించడం జరిగిందన్నారు.అంతేకాకుండా వ్యాపార వాతావరణాన్ని మరింత క్రమబద్ధీకరించడానికి మరింత భారమైన నిబంధనలను గుర్తించడానికి మరియు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సిఎస్ చెప్పారు.మార్చి 1వ వారంలోగా మిగిలిన సమ్మతులను హాజరయ్యేలా చూసుకోవాలని సిఎస్ ఆయా విభాగాలను ఆదేశించారు.రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేసే స్థితిని సమీక్షించడానికి మరియు మన రాష్ట్రం నుండి ఉత్తమ పద్ధతులను ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లడానికి భారత ప్రభుత్వం నుండి ఒక బృందం మార్చి 1వ వారంలో రాష్ట్రాన్ని సందర్శించ నుందని తెలిపారు.అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతుల ఆధారంగా ఈబృందం కొన్ని సూచనలను కూడా ఇస్తుందని భావిస్తున్నట్లు సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.

ఈవీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అనంతరాము,బి.రాజశేఖర్, వాణి ప్రసాద్,ముఖ్య కార్యదర్శులు ముకేశ్ కుమార్ మీనా,శశి భూషణ్ కుమార్,ఎస్ సురేశ్ కుమార్,కార్యదర్శులు డా.ఎన్.యువరాజ్, ఎంఎం నాయక్,సౌరవ్ గౌర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

వల్లభనేని వంశీకి 20 ప్రశ్నలు..

-మొదటిపేజీ తరువాయి

వంశీని ముగ్గురు ఏసీపీలు విచారించారు. మరో వైపు వంశీ రిమాండ్‌ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు పొడిగించింది. గతంలో విధించిన రిమాండ్ గడువు నేటితో ముగియనుండటంతో జైలు నుంచే వంశీని వర్చువల్‌గా జడ్జి ఎదుట పోలీసులు హాజరుపరిచారు. అనంతరం న్యాయమూర్తి మార్చి 11 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

చకచకా అమరావతి పనులు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. మార్చి 15వ తేదీ నుంచి అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి. అమరావతిలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా పనుల్లో జాప్యమైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో టెండర్ల ఖరారులో ఆలస్యం జరిగింది. తాజాగా టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా టెండర్లను ఖరారు చేయొద్దని ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు 62 పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే మరో 11 పనులకు కూడా టెండర్లు పిలవనున్నట్లు సమాచారం. టెండర్లు పిలిచేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వటంతో త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. మార్చి 15 నుంచి అమరావతిలో పనులు ప్రారంభం కానుండగా.. ఏప్రిల్ నుంచి జోరందుకోనున్నాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచి 30 వేల మంది కార్మికులతో అమరావతిలో పనులు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెప్తున్నారు.మరోవైపు తెలుగుదేశం పార్టీ 2014-19 మధ్యన అధికారంలో ఉన్న సమయంలో రాజధాని అమరావతిలో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం తలపెట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లోనే దీనికి శంకుస్థాపన జరిగింది. అయితే 2019 ఎన్నికల్లో గెలిచి వైసీపీ అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకానిక్ భవనం నిర్మాణం అటకెక్కింది. ప్రస్తుతం కూటమి సర్కారు అధికారంలోకి రావటంతో ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం నిర్మాణ కమిటీని నియమించింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సీఈవో మెంబర్ కన్వీనర్‌గా, టర్నర్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ నుంచి ఒక సాంకేతిక సభ్యుడు, ఐదుగురు సభ్యులు ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

మరో ఇన్నర్ రింగ్ రోడ్డు

తిరుపతి : ఆంధ్రప్రదేశ్‌లో మరో రింగ్ రోడ్డుకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పెద్దఎత్తున రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. రూ.506 కోట్ల అంచనా వ్యయంతో కుప్పానికి రింగు రోడ్డు, అంతర్రాష్ట్ర రహదారుల అభివృద్ధికి, వంతెనలకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ రింగ్ రోడ్డు, మిగిలిన పనులకు సంబంధించి ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. కుప్పం పట్టణానికి ఇన్నర్ రింగు రోడ్డును పూర్తి చేసేందుకు రూ.54 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు అధికారులు. ప్రస్తుతం ఉన్న రోడ్లని మరో 5 కిలోమీటర్లు నిర్మించి రోడ్డును పూర్తి చేస్తారు.కుప్పం నియోజకవర్గంలో 11 బ్రిడ్జిలను నిర్మించేందుకు 16వ ఆర్థిక సంఘం నిధులు రూ.38.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించినట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే నియోజకవర్గంలో 89 కిలోమీటర్ల రోడ్లను రూ.41.15 కోట్ల నాబార్డు నిధులతో అభివృద్ధి చేయనున్నారు. 67 కిలోమీటర్లున్న 8 రోడ్లను సీఆర్ఎఫ్ నిధులు రూ.134 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించారు అధికారులు. కుప్పం ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంగా ఉంది.. అందుకే అంతర్రాష్ట్ర రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు రూ.178.51 కోట్లతో ప్రతిపాదనలు పంపించామంటన్నారు అధికారులు. 43 కిలోమీటర్ల రోడ్లను కూడా 5 పనులుగా మంజూరుకు ప్రతిపాదించారు అధికారులు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రెండుసార్లు కుప్పంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆయనే స్వయంగా ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించారు. 27 కిలోమీటర్లున్న 5 రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రజలు అర్జీల్లో కోరారు. సానుకూలంగా చంద్రబాబు సానుకూలంగా స్పందించగా.. ఆ రోడ్లకు రూ.58 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు దాన్ని కూడా తాజా ప్రతిపాదనల్లో పెట్టారు అధికారులు. అంతేకాద

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 26.02.25 బుధవారం

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

మహిళలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
బాధిత మహిళలు "సఖి వన్ స్టాప్ సెంటర్" సహాయం పొందేందుకు
ఉమన్ హెల్ప్ లైన్ నెంబర్ 181
బాధిత మహిళల రక్షణ కోసం, వారి సమస్యల పరిస్కారం కోసం
ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)

మహిళలకు అండగా "సఖి వన్ స్టాప్ సెంటర్" ఉంటుందని జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. ఒంగోలులోని జీజీహెచ్ హాస్పిటల్ ఆవరణలో ఉన్న"సఖి వన్ స్టాప్ సెంటర్"ను మంగళవారం జిల్లా ఎస్పీ సందర్శించారు. సహాయం కొరకు వచ్చిన బాధిత మహిళలు ఉండేందుకు ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో కేంద్ర నిర్వాహణ గది, పోలీస్ సలహదారు గది, రెసెప్షన్, తాత్కాలిక వసతి, వైద్య సలహాదారు, న్యాయ సలహాదారు, కుటుంబ సలహా, వంటగది, కౌన్సిలింగ్ రూమ్ లను జిల్లా ఎస్పీ గారు తనిఖీ చేసి, రికార్డు లను పరిశీలించారు. సెంటర్ లో సిబ్బంది పనితీరును సమీక్షించి, పలు సూచనలు తెలియజేసారు. బాధిత మహిళల ఆశ్రయం కోసం, వారి సమస్య పరిస్కారం కోసం "సఖి వన్ స్టాప్ సెంటర్" ఆశ్రయించినప్పుడు వారి సమస్య తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు వ్యవహరించవలసిన విధివిధానాల గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేసినారు. భాదిత మహిళలు/చిన్నారులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాధితులకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే స్పందించాలని, వారితో సహృదయభావనతో మర్యాదగా, ఓపికగా వ్యవహరించాలని, వారికి తగిన సహాయం అందించి భరోసా కల్పించాలని, బాధిత మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరానికి కృషి చెయ్యాలని ఎస్పీ గారు సిబ్బందికి సూచించారు. జిల్లాలోని అన్ని రైల్వే స్టేషన్స్ , బస్ స్టాండ్ సెంటర్ మరియు ముఖ్యమైన కూడలిలో పోస్టర్లు, హోల్డింగ్స్ "సఖి వన్ స్టాప్ సెంటర్" గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందిని (తరువాయి 4లో...)

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభం

రిబ్బన్ కట్‌చేసి పోటీలను ప్రారంభించిన జనసేన పార్టీ స్పోర్ట్స్ పర్సన్ కన్నా రజిని

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 25)

పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులో గల ఆర్టీసి ప్రాంగణంలో భారీ ఎత్తున రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ పోటీలను జనసేన పార్టీ స్పోర్ట్ పర్సన్ కన్నా రజిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. క్రీడా రంగంలో కూడా మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నా రన్నారు. జనసేన పార్టీ ఎప్పుడూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మట్టిలో మాణిక్యం లా గ్రామీణ ప్రాంతాల్లోనే క్రీడాకారులు అత్యధికంగా ఉంటారన్నారు. మహిళలను చైతన్య పరిచేందుకు జనసేన నాయకులు (తరువాయి 4లో...)

శివరాత్రికి సర్వం సిద్ధం

నేడు వైభవోపేతంగా శివరాత్రి వేడుకలు
27న రథోత్సవం
ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన ఆలయ సేవకులు ఒగ్గు వెంకటరామయ్య, ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 25)

శివరాత్రి వేడుకలకు పొదిలి శ్రీ నిర్మమహేశ్వరస్వామి వారి దేవస్థానాన్ని ఆలయ సేవకులు ఒగ్గు వెంకట రామయ్య, ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి లు సర్వం సిద్ధం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనలతో వినూత్నంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. తొలి సారిగా ఆలయ ఆవరణలో పాటకచేరిని తొలగించారు. స్వామి వారి విగ్రహాల ఊరేగింపు, మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ ఆవరణ, ప్రాంగణమంతా కేవలం శివనామస్మరణ మాత్రమే వినపడే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 27న జరిగే రథోత్సవం అనంతరం ఓ శుభ ముహూర్తాన కోనేరులో తెప్పోత్సవం నిర్వహించేందుకు అధికారులు, ఇంజనీర్లు పర్యవేక్షించారు. ఆలయ నూతన ఛైర్మన్‌గా ఎంపికైన ఒగ్గు వెంకటరామయ్య ఎంతో ప్రతిష్టాత్మకంగా శివరాత్రి వేడుకలకు శ్రీకారం చుట్టారు. తెప్పోత్సవం నిర్వహణ అందులో భాగమే.. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, ఆలయ అధికారులు, పోలీసుల సహకారంతో అతి తక్కువ సమయంలోనే వైభవంగా వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఐదు దేవాలయాల సమూహం
నిర్మమహేశ్వరస్వామి ఆలయం

నిర్మమహేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో ఐదు దేవాలయాలు ఉన్నాయి. నిర్మలమైన మహీ అనగా భూమి యందు ఈశ అనగా ఉద్భవించినవాడు అందువల్ల 'నిర్మమహేశ్వరుడు' అను పేరు సార్థకమైంది. పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరస్వామి దేవస్థానం, కామాక్షీ సమేత కైలాసనాధ స్వామి వారి దేవస్థానం, త్రిపురసుందరీ సహిత భీమేశ్వరస్వామి. దేవస్థానం, శ్యామలా సహిత నగరేశ్వరస్వామి దేవస్థానం, నిర్మమహేశ్వరుని గుడికి దక్షిణాన నిమ్మవ్వగుడి ఉంది. బ్రహ్మోత్సవాలు జరిగే పది రోజులపాటు రోజుకో అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. ప్రతి రోజు ఉభయదాతలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. (తరువాయి 4లో...)

పి4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)

పి4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఆమె నాగులుప్పలపాడు మండలంలోని పోతవరం గ్రామంలో పర్యటించారు. ఆ గ్రామంలో పి4 సర్వే తో పాటు భూముల రీసర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. పీ4 సర్వేలో భాగంగా స్థానికులతో మాట్లాడి వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. సంక్షేమ పెన్షన్లను సచివాలయ సిబ్బంది అందిస్తున్న తీరును స్థానికుల ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది ఏమైనా లంచం అడుగుతున్నారా?.. అని స్థానికులను కలెక్టర్ ప్రశ్నించారు. సకాలంలో పెన్షన్ అందుతోందని, సిబ్బంది తమతో సత్ప్రవర్తన కలిగి ఉంటున్నారని, తాము ఎవరికీ ఎలాంటి లంచం ఇవ్వడం లేదని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టరుకు తెలిపారు. అనంతరం గ్రామంలో రీసర్వే చేస్తున్న భూములను కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వేలో నిర్లక్ష్యం వహించరాదని, మ్యుటేషన్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ముందస్తుగా నోటీసులు జారీ చేసి రైతుల సమక్షంలోనే సర్వే చేయాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఎంపిడిఓ మహాలక్ష్మి, తహసిల్దార్ ప్రవీణ్, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు. (తరువాయి 4లో...)

ఒంగోలులో వైసీపీ దాదాపు ఖాళీ

మాజీ మంత్రి బాలినేని సమక్షంలో
20 మంది కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు జనసేన తీర్థం
పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)

ప్రకాశం జిల్లా ఒంగోలులో వైసీపీ దాదాపు ఖాళీ అయ్యిందనే చెప్పవచ్చు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తన రాజకీయ చాణక్యం ప్రదర్శించారు. మొదట మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఒక్కరు మాత్రమే జనసేన పార్టీలో చేరారు. గత కొన్ని నెలలుగా తెరచాటు రాజకీయాలు నడిపి ప్రకాశం జిల్లా అంటే బాలినేని అడ్డా అని నిరూపించుకున్నారు. ఒకే రోజు ఏకంగా 20 మంది కార్పొరేటర్లను జనసేనలోకి చేర్చి జిల్లాలో తన పవర్ చూపించారు. మళ్ళీ బాలినేని పవర్ రాజకీయాలు ప్రారంభించారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అతి త్వరలో బాలినేని ఎమ్మెల్సీ కావడం ఖాయంగా కనిపిస్తుందని చెబుతున్నారు. బాలినేనికి పవర్ వస్తే వైసీపీ నుంచి జిల్లా వ్యాప్తంగా భారీగా జనసేనలోకి చేరికలు ఊపందుకుంటాయని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

మంగళవారం మంగళగిరిలోని జనసేన కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి బాలినేని తనయుడు బాలినేని ప్రణీత్‌రెడ్డితో సహా 20 మంది కార్పొరేటర్లు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ స్వయంగా పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఒంగోలు నుంచి పార్టీలో చేరిన వారి వివరాలు ఇలా...

ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ నేతలు, కార్పొరేటర్లు జనసేనలో చేరారు. ఒంగోలు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, డిఎల్‌డిఎ ఛైర్మన్ కోసూరి రాధ, 3వ వార్డు కార్పొరేటర్ గండు ధనలక్ష్మి, 5వ వార్డు కార్పొరేటర్ యెండేటి పద్మావతి, 6వ వార్డు కార్పొరేటర్ చల్లా తిరుమలరావు, 9వ వార్డు కార్పొరేటర్ వెన్నపూస సుభాషిణి, 19వ వార్డు కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్‌బాబు, 21వ వార్డు కార్పొరేటర్ యనమల నాగరాజు, 22వ వార్డు కార్పొరేటర్ కారంశెట్టి పుష్పలత, 23వ వార్డు కార్పొరేటర్ షేక్ ఇంతిజార్, 27వ వార్డు కార్పొరేటర్ జడ వెంకటేష్, 28వ వార్డు కార్పొరేటర్ నీలంరాజు సరోజ, 29వ వార్డు కార్పొరేటర్ షేక్ ఫాతిమా బీ, 30వ వార్డు కార్పొరేటర్ కాశీమహంతి చంద్రకళ, 31వ వార్డు కార్పొరేటర్ (తరువాయి 4లో...)

ఓటర్లను అపహాస్యం చేస్తున్న వైసీపీ

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)

ఓటు వేసి గెలిపించిన ఓటర్లను వైసీపీ నాయకులు అపహాస్యం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ధ్వజమెత్తారు. ఒంగోలులోని జిల్లా పార్టీ నూతన కార్యాలయానికి మంగళవారం వచ్చిన ఆమెకు బిజెపి నాయకులు స్వాగతం పలికారు. ఆమె కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా రావడానికి నిబంధనలు ఉన్నాయని, నిబంధనలకు అనుగుణంగా ప్రతిపక్ష హోదా ఇవ్వాలా లేదా అనేది స్పీకర్ నిర్ణయాన్ని బట్టి ఉంటుందన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వడం కష్టమని పురంధరేశ్వరి తేల్చిచెప్పారు. అసెంబ్లీకి హాజరై నిర్మాణాత్మకంగా వ్యవహరించి ప్రజా సమస్యలపై గళం విప్పే అధికారం ఆయనకు ఉందన్నారు. జగన్ ప్రభుత్వ హయంలో గౌరవ సభను కౌరవ సభగా మార్చిన విషయాన్ని పురంధరేశ్వరి ప్రస్తావించారు. అధికారంలో ఉన్నపుడు (తరువాయి 4లో...)

మహిళలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్

ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు రక్షణ, సహాయం అందించడం కోసం సఖి కేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సెంటర్ లో పోలీసు, వైద్య, న్యాయ, మహిళా , శిశు సంక్షేమ విభాగాలకు చెందిన సిబ్బంది ఉంటారని, మహిళా బాధితుల సమస్యను బట్టి సఖీ కేంద్రంలో సోషల్ కౌన్సెలర్, లీగల్ కౌన్సెలర్లు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని, అవసరమైతే పోలీసుల సహాయం కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. అతివల సమస్యల సత్వర పరిష్కారానికి, రక్షణ కల్పించేందుకు "సఖి వన్ స్టాప్ సెంటర్" ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. మహిళలు/చిన్నారులు ఎటువంటి సహాయం కావాలన్నా ఉమెన్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 181కు కాల్ చేసి సంప్రదిస్తే "సఖి వన్ స్టాప్ సెంటర్" నుండి సహాయం పొందవచ్చన్నారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు,యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపులు,బాల్య వివాహాలు,కిడ్నప్, సోషల్ వెబ్సైట్ల ద్వారా జరిపే నేరాలు,వరకట్న వేధింపులు, మరణాలు, పనిచేసే ప్రదేశంలో మహిళలపై వేధింపులు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై మహిళలు నిర్భయంగా ఈ నెంబర్ కు కాల్ చెయ్యవచ్చుననని ఎస్పీ తెలిపారు. బాధితుల రిక్వెస్ట్ మేరకు గరిష్టంగా 10 రోజుల లోపు ఆశ్రయంతో పాటు భోజనం ఇతర వసతులు కల్పించడం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ వెంట డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ జ్యోతి సుప్రియ, లాయర్ యస్. స్పందన, డబ్లూ ఏఎస్ఐ గౌతమి, సిబ్బంది ఉన్నారు.

అట్టహాసంగా రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభం

శ్రావణి వెంకటేశ్వర్లు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభించేందుకు రావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఏదో ఒక కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది మహిళల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 జట్లు పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. అదే విధంగా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి జబర్దస్త్ టీమ్ సభ్యులతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి ఇనగంటి శైలజ, మాజీ ఎంపిపి వెలిశెట్టి విజయగౌరి, పొదిలి పట్టణ జనసైనికులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ఒంగోలులో వైసీపీ దాదాపు ఖాళీ

తన్నీరు నాగజ్యోతి, 32వ వార్డు కార్పొరేటర్ తాడి కృష్ణలత, 36వ వార్డు కార్పొరేటర్ దాకా సుజాత, 39వ వార్డు కార్పొరేటర్ గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ 42వ వార్డు కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, 44వ వార్డు కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాలరెడ్డి, 1వ వార్డు కార్పొరేటర్ కోటపుడి సామ్రాజ్యం భర్త ప్రభాకరరావు, కో ఆప్షన్ మెంబర్లు వర్ధు శేషయ్య, షౌకత్ అలీ, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పలువురు వైసీపీ నేతలు మాజీ మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.

ఓటర్లను అపహాస్యం చేస్తున్న వైసీపీ

సభ్యులు లేచి మాట్లాడాలని చూస్తే మైకులు కట్ చేయడం, తిట్టడం వంటి చర్యలకు పాల్పడిన విషయాన్ని ప్రస్తావించారు. మీకు ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రజా ప్రతినిధులుగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యల పై గలం విప్పొచ్చని పురంధరేశ్వరి సూచించారు.

పి4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

శివరాత్రికి సర్వం సిద్ధం

శ్రీకృష్ణదేవరాయలకాలంలో రూపుదిద్దుకున్న దేవాలయం

పొదిలిలోని నిర్మమహేశ్వరస్వామి దేవాలయాన్ని శ్రీకృష్ణదేవరాయుల కాలంలో శ్రీయల్లంరాజు పెదకొండమరాజు నిర్మించినట్లు స్థల పురాణాలు చెబుతున్నాయి. దేవాలయం నిర్మించక ముందు ఆ స్థలంలో గోవిందుడు అతని భార్య తులసమ్మ ఒక గుడిసె వేసుకుని నివసించేవారు. వారి ఇంటి సమీపంలో ఒక ఆవులదొడ్డి, ఒక పుట్ట ఉండేదట. ఆవులన్నీయు సంవృద్ధిగా పాలు ఇస్తూ ఉండేవి. వాటి యజమాని గోవిందుడు పాలనన్నింటిని దూడలకే వదిలేసేవాడు. ఆవుల్లో నందిని అను పేరుగల ఆవు ఉండేది. ఆవుకు ప్రతి రోజు పొదుగులో పాలు లేకుండా ఉండటాన్ని గోవిందుడు గమనించి ఒక రోజు దుడ్డుకర్ర పెట్టుకొని రాత్రంతా కావలా ఉన్నాడు. అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో ఆ ఆవు పుట్టమీద నిలబడి స్వామికి పాలిస్తుంది. ఇది గమనించిన గోవిందుడు తన చేతిలో ఉన్న దుడ్డుకర్రను బలంగా విసిరివేయగా పుట్టలో ఉన్న శివలింగం పెచ్చులేచి పోయి స్వయంభువుడుగా శివలింగం బయటపడింది. తర్వాత నిర్మమహేశ్వరుడు అనే పేరున శివాలయం నిర్మించినట్లు పెద్దలు చెబుతారు.

రథోత్సవం ప్రాముఖ్యత : బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 27న రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. 1916 సంవత్సరంలో వెంకటగిరిరాజు కాలం నుంచి ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు, రథోత్సవం జరుగుతుందని పెద్దలు చెబుతున్నారు. శివరాత్రి పండుగ అయిన మరుసటి రోజు పొదిలిలో రథోత్సవం జరుగుతుంది. పొదిలిలో జరిగే రథోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా హాజరవుతారు. అన్నికులాలు, మతాలకు చెందిన ప్రజలు సామూహికంగా రథోత్సవంలో పాల్గొనడం ఇక్కడ ప్రజల ఐక్యమత్యంను చాటుతుంది.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 25)

కంభం మండలం హజరత్ గూడెం ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీడీవో వీరభద్రాచారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వసతులు, సౌకర్యాలను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రంథాలయాన్ని,డిజిటల్ తరగతులను, పాఠశాల నిర్వహణ తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న ప్రధానోపాధ్యాయురాలు సరోజను ఎంపీడీవో అభినందించారు.

నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్చార్జి

బుర్రా మధుసూదన్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 25)
మహా శివరాత్రి పండుగలో ఉపవాసం, శివునిపై ధ్యానం, ఆత్మపరిశీలన, సామాజిక సామరస్యాన్ని పాటిస్తూ భక్తి ప్రవత్తులతో శివాలయాలలో జాగరణ పాటించు భక్తులకు ఆ పరమశివుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని అన్నారు మాజీ ఎమ్మెల్యే , కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్. మహాశివరాత్రి శివ –పార్వతుల పరిణయం జరిగిన పర్వదినాన, హరహర మహాదేవ శంభో శంకరా అంటూ ముక్కంటి ఆలయాలన్నీ ముక్తకంఠంతో భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్న వేళ ఆ దేవ దేవుడు పరమశివుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపైన నిండుగా మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు.

ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

శ్రీవల్లి భుజంగేశ్వరస్వామి దేవస్థాన ఈఓ గిరి రాజు నరసింహబాబు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
పామూరు గ్రామంలో వెలసిన అటువంటి శ్రీవల్లి భుజంగేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. బుధవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవలు మొదలై అనంతరం అభిషేకాలు అనంతరం భక్తులు సహాయ , సహకార్ధాలతో అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఊరేగింపు మడవీధుల్లో కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జరుగుతుందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి గిరి రాజు నరసింహ బాబు తెలిపారు . ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు బండ్ల నారాయణ, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, వల్లి భుజంగేశ్వర స్వామి ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఈఓ నర్రా నారాయణరెడ్డిని సన్మానించిన కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 24)
శ్రీ పార్వతీ దేవి సమేత నిర్మ మహేశ్వర స్వామి వారి దేవస్థానం ఈఓ నర్రా నారాయణరెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు పొదిలి శివాలయంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఈఓ నర్రా నారాయణరెడ్డి ని ఘనంగా సన్మానించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సంఘం నాయకులు ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ప్రతినిధి ధూళిపాళ్ల మల్లికార్జునరావు, రాష్ట్ర బ్రాహ్మణ సెక్రటరీ సంఘరాజు సాయి మనోజ్, బెంగళూరు నారాయణ కాలేజీ డీన్ బచ్చలి నాగరాజు, నందనమారెళ్ళ బ్రాహ్మణ సత్రం అధ్యక్షులు మాచవరం వెంకట రమేష్‌బాబు, కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్, సహాయ కార్యదర్శి సాధు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 25)
కొండపి నియోజకవర్గ ప్రజలకు ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు . పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సత్య ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని, ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ,సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు సత్య తెలిపారు.

యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసిన జగన్

ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 25)
కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలపాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు కోరారు. మాచర్ల మండలం జమ్మలమడక ,లింగాపురం గ్రామాలలో టీచర్లను గ్రాడ్యుయేషన్స్ ఓటర్స్ ని కలసి మంగళవారం మద్దతు కోరారు. యాగంటి మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించండి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మలమడక రావడం జరిగిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అంటే మన కూటమి ప్రభుత్వం వల్లే అవుతుందని, రేపు 27వ తేదీన జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేందర్ ప్రసాద్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఏవిధంగా అభివృద్ధిలో వెనుకబడిందో మనందరం చూసామని, ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తుని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, టీచర్స్ ని బ్రాందీ షాపుల దగ్గర కాపలాగా పెట్టి వారి మనోభావాల్ని కించపరిచిందని, మళ్లీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలాగా నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని, రేపు జరగబోయే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేందర్ ప్రసాద్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గత ప్రభుత్వంలో రోడ్లు విషయంలో ఎన్నో బాధలు పడ్డాం. సంపాదించింది మొత్తం రిపేర్లకే అయిపోయేది. ఇప్పుడు చంద్రబాబు వచ్చాక, ఆ బాధలు అన్నీ తప్పాయి. బాబు అడ్మినిస్ట్రేషన్ నంబర్ వన్ అని యాగంటి ముక్తకంఠంతో వెల్లడించారు. సీఎం చంద్రబాబు కృషి ఫలించింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద ఏపీ మిర్చికి కేంద్రం మద్దతు ప్రకటించింది అని క్వింటా మిర్చికి రూ.11,781 మద్దతు ధరగా నిర్ణయించింది అని మన పల్నాడు మిర్చి రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం అందించిన తీపి కబురు అని యాగంటి వెల్లడించారు.ప్రతిపక్ష హోదా ఎవరు ఇస్తారో కూడా తెలియని జగన్ రెడ్డి, అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని అడగడం సిగ్గు చేటు అని ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోయినా సిగ్గు, శరం గాలికి వదిలేసి ప్రజలను తన పిచ్చి మాటలు, తిక్క చేష్టలతో తికమక పెడుతున్నాడు. ఇది పద్ధతి కాదని రాష్ట్ర ప్రజలు నీకు పులివెందుల ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని కాబట్టి నువ్వు నీకు ఇచ్చిన బాధ్యత నిర్వర్తించాలని యాగంటి మల్లికార్జున రావు మీడియా ముందు వెల్లడించారు . పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న ఇప్పటి ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు వైసీపీ ప్రభుత్వంలో అప్పటి విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ చిన్న చిన్న విషయాలలో కూడా టీచర్స్ ని సస్పెండ్ చేసి ఇబ్బంది పెడుతున్న కూడా లక్ష్మణ్ రావు గత వైసీపీ ప్రభుత్వాన్ని ఒక్క విమర్శించిన దాఖలు లేవని , ఉద్యోగస్తులకు అండగా చిన్న ధర్నా కార్యక్రమం కూడా చేయకపోవడం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకి, టీచర్స్ కి, గ్రాడ్యుయేషన్స్ అందరికీ తెలుసని యాగంటి వెల్లడించారు. పట్టభద్రులకు అండగా ఉండే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఓట్లు వేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అధికారం రావడానికి మీరు ఏ విధంగా కృషి చేశారో అదే విధంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ మెజార్టీ కృషి చేయాలని యాగంటి మల్లికార్జున్ రావు ప్రభుత్వ ఉద్యోగులను,టీచర్స్‌ని గ్రాడ్యుయేషన్స్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో గొబ్బురి కోటయ్య, మున్నా నరసింహారావు, గోవిందయ్య, దుర్గింపూడి పాపిరెడ్డి, అంజిరెడ్డి,గొబ్బూరి సుబ్బయ్య, తిక్క కొండలు,బొట్టు కోటేశ్వరరావు,గాజుల ఆంజనేయులు, దుబ్బాకుల ప్రసాద్ రావు.కోటేశ్వరరావు,సత్యం,కురకుల శ్రీను,వీర్ల మల్లయ్య, చంద్రయ్య, శ్రీను,రామాంజినేయులువీరయ్య ,మల్లిఖార్జునరావు, నరసింహారావు, శ్రీనివాసరావు,నాగేశ్వరావుకృష్ణ , కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాతపాడు హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 25)
మండలంలోని పాతపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు బాపిరెడ్డి ఇందిరా ఆధ్వర్యంలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు పాఠశాలలో చదువుతున్న మూడు నుంచి 9వ తరగతి వరకు గల విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముందుగా సరస్వతి పూజ నిర్వహించి అనంతరం తీపి జ్ఞాపికగా గ్రూప్ ఫోటో తీసుకున్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఇందిరా, ఉపాధ్యాయుల యొక్క ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి మంచి మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ ఆర్.సుబ్బారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు జి సి హెచ్ కృష్ణారెడ్డి పాల్గొని పాతపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా పాఠశాలకు ఎలాంటి అవసరం ఉన్న మేము తప్పకుండా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, షేక్ సాబీర్, నాగిరెడ్డి, శ్రీనివాసులు, శాంతమ్మ, ప్రసన్నాంజనేయులు, మోహన్‌రెడ్డి, బుల్లి అంకమరావు, సావిత్రమ్మ, నారాయణరెడ్డి, సుబ్రహ్మణ్యం, గౌనున్ని, జయరావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేస్ ఎన్.ఆర్ ఒలింపియాడ్‌లో సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)
ఒంగోలు నగరంలోని పేస్ ఎన్.ఆర్. ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం జరిగిన సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. మండల విద్యాధికారి కిషోర్ బాబు ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలను ఆసక్తిగా ఆయన తిలకించారు. శాస్త్రీయ దృక్పథాన్ని మరింతగా పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించటానికి శాస్త్రీయ ఆలోచనలు ఎంతో కీలకమని అన్నారు. డివిజనల్ పి.ఆర్.ఓ. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేలా ఈ ప్రదర్శనను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని పేర్కొన్నారు. ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే అందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ, శంభోశంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

పట్టణ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
పామూరు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపి, పార్వతీ పరమేశ్వరుల చల్లని దీవెనలు అందరిపై మెండుగా కురిసి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్ అన్నారు.

ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరం

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 25)
రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు 120 రోజుల వృత్యాంతర శిక్షణలో భాగంగా కొండపి మండలం ప్రభుత్వ హైస్కూల్ నందు జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం ఆరు రోజులు పాటు దిగ్విజయంగా నిర్వహించారు. ఈ ఆరవ రోజు శిక్షణ కార్యక్రమంలో పిల్లల మేదోభివృద్ధి, సామాజిక భావోద్యోగం, భాష, అక్షరాస్యత అభివృద్ధి అనే అంశాలపై శిక్షణ నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు వసంతరావు, చంద్రశేఖరరావు, హనుమంతరావు టీచర్లు అంగన్వాడి టీచర్ శిక్షణ ఇవ్వగా కోర్స్ డైరెక్టర్లుగా ఎంఈఓ లు సురేఖ రామారావు వ్యవహరించారు. సిడిపిఓ మాధవి విక్టోరియా రాణి పరిశీలకులుగా పాల్గొని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. శిక్షణ ముగింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథులుగా కొండపి ఎంపీడీవో రామాంజనేయులు వెంకటేశ్వర్లు పాల్గొని అంగన్వాడీ సిబ్బంది తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పరిశీలించారు. అనంతరం చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రంలో చదువు పూర్తి చేసుకున్న తర్వాత ప్రాథమిక పాఠశాలలోకి ప్రవేశం పొందు సమయంలో జరిపే గ్రాడ్యుయేషన్ డే కోసం అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన సైన్స్ ఫెయిర్ బొమ్మలను ఎంపీడీవో రామాంజనేయులు అభినందించారు.

మహా శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ఐ వి వేమన

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 24)

పొదిలి పట్టణంలోని శ్రీ పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా బుధ, గురువారాల్లో జరుగు ఉత్సవ ఏర్పాట్లను ఎస్ఐ వి వేమన మంగళవారం పరిశీలించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, దేవస్థాన చైర్మన్‌గా ఎన్నికైన ఒగ్గు వెంకటరామయ్యలతో కలిసి బుధవారం భక్తులకు జరిగే ఆలయ దర్శనం ఏర్పాట్లు, రాత్రి జరుగు సంస్కృతి కార్యక్రమాల పర్యవేక్షణ, గురువారం జరుగు రథోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన విషయాలపై కూలంకుశంగా చర్చించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ బ్రమ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. భక్తులు, ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు తమకు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో దైవ దర్శనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎంవి రమణ కిషోర్, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 25)

యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు . పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆకాంక్షించారు.

ప్రతి రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉండేలా చర్యలు

ఏఓ వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఫిబ్రవరి 25)

మండలంలోని కెల్లంపల్లి, గోసుకొండ అగ్రహారం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క రైతుకు 11 అంకెల విశిష్ట సంఖ్యను కలిగి ఉండేలా చర్యలు తీసుకుని రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులచే నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వమే రైతులు పండించిన కందులను క్వింటాల్ కి మద్దతు ధర రూ. 7550 లను రైతులకు అందజేసి ప్రాథమిక సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేస్తుందని రైతులకు తెలియజేశారు. అనంతరం గ్రామాలలోని రైతుల పలు పంటలను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శర్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతి శిక్షణలో పాల్గొన్న ఎంఈవోలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 25)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జ్ఞానజ్యోతి కార్యక్రమం చివరి రోజున ముఖ్య అతిథులుగా ఎంఈఓ1 కె శివ నాగేశ్వరరావు, ఎంఈఓ2 రమణయ్య హాజరయ్యారు. అంగన్వాడీ టీచర్ల శిక్షణలో ప్రధానమైన క్షేత్ర స్థాయి మూల్యాంకనము ను రిసోర్స్ పర్సన్‌లు కె రమేష్,అంజమ్మ,విజయలక్ష్మిలు విశ్లేషణాత్మకంగా టీచర్లకు వివరించారు. మండల విద్యాధికారులు టిఎల్ఎం మేళ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా వినియోగించడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశంగా ఉండాలని వారు తెలిపారు. ముఖ్య ముఖ్య అతిథులు చేత మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ కె.రమేష్, సూపర్వైజర్లు అంజమ్మ, విజయలక్ష్మి, నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నెరవేరిన 77ఏళ్ల కల

ఎరిక్షన్ బాబు చొరవతో టి చెర్లోపల్లికి తారు రోడ్డు

కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తూ

సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సినీ నిర్మాత అట్లూరి

రూ.1.40 కోట్లతో చరిత్రలో తొలిసారి గ్రామానికి రోడ్డు నిర్మాణం

వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు

ధన్యవాదాలు తెలుపుతున్న గ్రామస్తులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 25)

త్రిపురాంతకం మండలం టి.చెర్లోపల్లి గ్రామానికి ఏళ్ల తరబడి రోడ్డు లేని పరిస్థితి గ్రామ రవాణా విషయమై గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా చొరవ తీసుకొని రూ. 1.40 కోట్లతో తారు రోడ్డును నూతనంగా నిర్మించారు. దీంతో గ్రామం పుట్టినప్పటి నుండి ఇప్పటికి రోడ్డు లేకపోవడం ఎరిక్షన్ బాబు చొరవతో రోడ్డును నిర్మించడంతో గ్రామస్తులు ఎరిక్షన్ బాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఎరిక్షన్ బాబు సాయంతో రోడ్డు వేయడంతో తమ గ్రామ సమస్య తొలగిపోయిందని ఆనందం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా పోస్ట్ చేసిన సినీ నిర్మాత అట్లూరి నారాయణరావు సినీ నిర్మాత అట్లూరి నారాయణరావు సైతం యర్రగొండపాలెం నియోజకవర్గం త్రిపురాంతకం మండలం టి చెర్లోపల్లి గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో 77 ఏళ్ల తర్వాత 1.40 కోట్లతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డుపై అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.



వృత్తి విద్యలతో సత్వర ఉపాధి అవకాశాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)

వృత్తి విద్యలతో సత్వర ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని జెకే ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అనపర్తి కృష్ణఫర్ అన్నారు. జెకే ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుక ఒంగోలులోని సిపిఐ కార్యాలయం సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ శ్యాంసుందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కృష్ణ ఫర్ పాల్గొని ప్రసంగించారు. జెకె ఒకేషనల్ కాలేజీ ఎంతోమంది విద్యార్థులను ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తీర్చిదిద్దిందని, వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ముందుకు వెళ్లాలని కోరారు. శ్రీనిధి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ వాయల వెంకటరత్నం మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సులు పేద దిగువ మధ్యతరగతి విద్యార్థులకు వరం లాంటివని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. న్యాయవాది, సామాజికవేత్త డాక్టర్ నూకతోటి రవికుమార్ మాట్లాడుతూ చదువుని, తల్లిదండ్రులను అధ్యాపకులను పెద్దలను గౌరవించే వారికి ఖచ్చితంగా మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సభలో అసోసియేషన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అధ్యక్షుడు ధారా మోహనరావు నర్సింగ్ లెక్చరర్ హేమాంజలి, సుబ్బారెడ్డి రాగ లత తదితరులు పాల్గొనగా కోర్సులు మంచి మార్కులు సాధించిన విద్యార్థులను మెమెంటోలు బహూకరించాలని, అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

తలమళ్ల స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పరిశీలించిన డిఎల్‌పిఓ హనుమంతరావు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 24)

మండలంలోని తలమళ్ల గ్రామ పంచాయితీ పరిధిలోని ఒంగోలు కర్నూల్ జాతీయ ప్రధాన రహదారికి ఇరువైపులా వున్న పేడ దిబ్బలను సర్పంచ్ సుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శి మారెళ్ల పద్మ మంగళవారం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కనిగిరి డిఎల్‌పిఓ హనుమంతరావు స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి సుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శి మారెళ్ల పద్మ, స్థానిక నాయకులు గోగినేని వెంకట్రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 24)

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. దీప్తి అన్నమయ్య సంకీర్తనల ఆలాపనతో భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 25)
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు. పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 25)
రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ కోరారు. మంగళవారం పొదిలిలోని రైతు భరోసా కేంద్రంలో రైతులతో ఆయన సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జైను లాబ్ది విశిష్ట విశిష్టన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 25)
ఈ పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివుని దివ్యశక్తి మీకు తోడుగా ఉండాలని, మీ జీవితంలో సంతోషం విరిజిల్లాలని మీకు ఆనందం శాంతి సామరస్యాన్ని అనుగ్రహించాలని, నీ జీవితాల్లో కష్టాల్ని ఎదుర్కొనే శక్తి ప్రసాదించాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి ఆకాంక్షించారు. అదేవిధంగా ఆ పరమశివుడి ఆశీస్సులు మీకు దక్కాలని కోరుకుంటూ.....ఓం నమః శివాయ హర హర మహాదేవ శంభో శంకర..అని కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్‌వాడీలకు ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 25)
మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ రవిచంద్ర అధ్యక్షతన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆరు రోజులు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో ఎంఈఓ రవిచంద్ర మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో భాగంగా ఈసీసీ ఈడే గ్రాడ్యుయేషన్ డే సంసిద్ధ కార్యక్రమాలపై శిక్షణలో అవగాహన ఇవ్వటం జరిగింది. వాటి వలన కలిగే ప్రయోజనాలు ప్రదర్శన ద్వారా అవగాహన చేశారు. అనంతరం ట్రైనింగ్ సర్టిఫికెట్ అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి, ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్రావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో రోజు వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి అర్చకత్వంలో కాశీ విశ్వేశ్వర స్వామి వారికి రుద్ర, చండి యాగ పూజలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని సంతపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు వేంచేసియున్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ప్రాంగణంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేద పురోహితులు బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి బ్రహ్మత్వంలో అర్చకుల మంత్రోచ్చారణ మంగళ వాయిద్యాల నడుమ రెండో రోజు విశ్వేశ్వర స్వామి వారికి విశేష అభిషేకములు, రుద్రయాగం, చండీయాగం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టారు. అనంతరం కాశీ విశ్వేశ్వర స్వామి వారికి విశేష హారతులను సమర్పించారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలతో పాటు రుద్ర, చండీ యాగం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 26వ తేదీ బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారు జామున నుంచి స్వామి వారికి విశేష పంచామృత అభిషేకాలు వంటి వాటిని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం భక్తులకు స్వామివారి దివ్యదర్శనాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. శివరాత్రి నాడు రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున నాలుగు గంటల వరకు లింగోద్భవ కాలం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గురువారం రోజున పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంతో పాటు పూర్ణాహుతి కార్యక్రమంతో స్వామివారి కార్యక్రమాలు సంపూర్ణమవుతాయని వెల్లడించారు. పట్టణ ప్రజలందరూ స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహం పొందాలని ఆయన ఆకాంక్షించారు.

కనిగిరి మోడల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏపీ మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 25)
కనిగిరి మోడల్ స్కూల్‌ను మంగళవారం ఏపీ మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్‌వి రవి సాగర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా సేవలను, విద్యార్థుల ప్రగతి నివేదికలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల విధుల హాజరు రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాలికల వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విచారించారు. పాఠశాలలో నెలకొన్న పరిస్థితులను ఎస్ఎంసి చైర్మన్ పి మోహన్ డిప్యూటీ డైరెక్టర్ రవి సాగర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రిన్సిపల్ విధుల గైర్హాజరు, నాన్ టీచింగ్ స్టాఫ్ నిర్లక్ష్య ధోరణి, విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాట, మౌలిక వసతులు లేమి సమస్యలను, విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న ఆందోళనను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని డిప్యూటీ డైరెక్టర్ రవి సాగర్ ఎస్ఎంసి చైర్మన్‌కు తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ రవి సాగర్ వెంట ఏపీ మోడల్ స్కూల్స్ ఏఏఎం ఓ ఎం శరత్ బాబు విజిట్లో పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు

మల్లన్న దర్శనానికి ఒంగోలు నుంచి శ్రీశైలానికి రైలు మార్గం నిర్మించాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహా శివుని అనుగ్రహం , కరుణ, కటాక్షాలు, శుభాశీస్సులు ఎల్లవేళలా మీ ,మీ కుటుంబాలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే శ్రీశైలం మల్లన్న దర్శనానికి జిల్లా కేంద్రం ఒంగోలు నుంచి చీమకుర్తి ,పొదిలి, మార్కాపురం, దోర్నాల మీదుగా శ్రీశైలం మల్లన్న దేవస్థానం వరకు రైలు మార్గం నిర్మించాలని, దీని ద్వారా దేశంలో ఉన్న కోట్లాదిమంది శివ భక్తులకు మల్లన్నను దర్శించుకోవడానికి మార్గమవుతుందని, అలాగే జిల్లాలోని ప్రముఖ శివాలయాల అభివృద్ధికి దేవాదాయ శాఖ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో టెంపుల్ టూరిజం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు.

జిల్లా ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)
ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆకాంక్షించారు. శివ పార్వతుల కళ్యాణం లోక కళ్యాణమని పేర్కొన్నారు. ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమ శివుడిని పూజిస్తే అందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో మహా శివరాత్రి ఒకటి అని, హరహర మహాదేవ.. శంభోశంకర అంటూ భక్తుల నినాదాలతో దేవాలయాలు మార్మోగుతూ ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందన్నారు. శివపార్వతుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ,సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు.

విద్యార్థులు ఉన్నత మార్కులు తెచ్చుకోవాలి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి

యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 25)
యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ , వార్షికోత్సవ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఎరిక్షన్ బాబుని ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన విద్య ప్రమాణాలతో ముందుకు వెళుతున్నారని గుర్తుచేశారు. అనంతరం వివిధ రంగాలలో విద్యార్థులకు బహుమతులను ఎరిక్షన్ బాబు అందజేశారు. పాఠశాలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను చెప్పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, ఎస్ఐ చౌడయ్య, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పాఠశాల చైర్మన్ రసూల్ ఖాన్ , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంతో ప్రాముఖ్యమైనదని, శివపార్వతుల వివాహం జరిగిన రోజు మహాశివరాత్రి అని, పరమశివుడు కైలాస పర్వతంతో ఒకటై పరిపూర్ణ నిశ్చలత్వంతో పర్వతంలా మారిన రోజు అని, మహాశివరాత్రి రోజున శైవ క్షేత్రాలు శివనామస్మరణంతో మారుమ్రోగుతాయని, భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి, నియోజకవర్గంలోని శివాలయాలలో భక్తులు శివపార్వతులను దర్శించుకుని పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రులు కాగలరని దారపనేని ఆకాంక్షించారు.

స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి అందజేయడం అభినందనీయం

ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, సమకూర్చిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్యక్షతన పరీక్షా సామాగ్రి ప్యాడ్లు, పెన్నులు అందజేయడం అభినందనీయమని ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమ అభివృద్ధికి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

బెల్ట్ షాపు పై ఎక్సైజ్ అధికారుల దాడి 12 క్వార్టర్ బాటిళ్లు సీజ్.. ఒకరు అరెస్టు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 25)
కంభం మండలంలోని కంభం గ్రామంలో గల అర్బన్ కాలనీ యందు తెల్లవారుజామున అక్రమంగా మద్యం కలిగి ఉండి బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ దాడుల్లో అర్ధవీడు మండలం యాచవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 12 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ , ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉంది

సిసిఎల్ఏ జయలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)
ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సి.సి.ఎల్.ఏ. శ్రీమతి జయలక్ష్మి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నిటినీ పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీసర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ

సదస్సుల్లో నమోదైన దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పునఃపరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. నిరభ్యంతర ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి జీవో నెంబరు.30 లోని నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏపీ స్టేట్ వీల్ చైర్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ 24-25 పోటీలో పథకాలు సాధించిన బాపట్ల యువకులు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 25)
ఈ నెల 23వ తేదీ జరిగిన నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ డీ.ఎస్.ఏ ఇండోర్ స్టేడియం నందు తొమ్మిదోవ ఏపీ స్టేట్ వీల్ చైర్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ 24-25 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఖేలో ఇండియా ఫెన్సింగ్ సెంటర్ నందు శిక్షణ పొందుతున్న ముగ్గురు బాపట్ల క్రీడాకారులు పాల్గొని మెడల్స్ సాధించారు, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. క్రీడాకారులు ఎస్ కేదారేశ్వరరెడ్డి, సబర్‌లో గోల్డ్ మెడల్ జె. సాయి చరణ్, ఇప్పి లో సిల్వర్ మెడల్ కె విజయ్, సబ్రేలో సిల్వర్ మెడల్ జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు, ఖేలో ఇండియా ఫెంచింగ్ కోచ్‌గా నాగా చిరంజీవిలను జిల్లా క్రీడా ప్రాంధికార సంధి అధికారి లో కె పౌల్ కుమార్ అభినందించారు. డిస్ట్రిక్ స్పోర్ట్స్ దేవలెప్మెంట్ ఆఫీసర్, డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ, బాపట్ల జిల్లా కె నాగ చిరంజీవి కోచ్ ఆధ్వర్యంలో జరిగింది.

జెఈఈ మెయిన్స్‌లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థి ఆల్ ఇండియా టాపర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)
ఈ నెల 23వ తేదీన వెలువడిన జెఇఇ మెయిన్స్ రెండవ పేపర్ పరిక్షా ఫలితాలలో జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థి లోక్ క్రితి ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలు రాబడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాను విద్యారంగంలో జాతీయ స్థాయిలో నిలబెట్టిన శ్రీ సర్వతి విద్యాసంస్థల చైర్మన్ ఆవుల వెంకటరమణారెడ్డిని అభినందించి, మీరు ఇంకా మీ విద్యాసంస్థను రాష్ట్ర స్థాయిలో ఎంతో మంది విద్యార్థులను ఇదే విధంగా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో మన పేరుని నిలబెట్టాలని అభినందించారు. పటిష్టమైన విద్యాప్రణాళికను రూపొందించి ఈ ర్యాంక్, ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన డైరెక్టర్లు ఎ గణేష్ రెడ్డి, ఎ గంగా శంకర్‌రెడ్డి, సిఇఓ ఎన్ సురేష్‌లను కూడా ముఖ్యమంత్రి అభినందించారు.

పర్యాటకంతో విద్యార్థుల పరవశం

కంభం చెరువు అందాలను చూసి పులకించిపోయిన విద్యార్థులు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 25)
స్థానిక బోర్డు స్కూల్ విద్యార్థులు విహారయాత్రలో భాగంగా మంగళవారం చారిత్రక కంభం చెరువును సందర్శించారు. చెరువు అందాలను తిలకించి విద్యార్థులు పులకించిపోయారు. ఉపాధ్యాయురాలు ఖుర్షీద్ తమీన్ కంభం చెరువు ప్రాశస్త్యాన్ని , విస్తీర్ణాన్ని, వినియోగాన్ని విద్యార్థులకు వివరిస్తూ, చెఱువు నిర్మాణ చారిత్రక ఘట్టాలను పూసగుచ్చారు.ఆసియా ఖండంలో అతిపెద్ద చెరువుగా ఖ్యాతిగాంచిన కంభం చెరువు అందాలను వీక్షించిన విద్యార్థులు పరవశించిపోయారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల వెంకటేశ్వర్లు, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు అరుణ్ కుమార్, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
ఆ పరమశివుడు ఎంతో ఇష్టంగా పూజలు అందుకునే శివరాత్రి పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన జిల్లా ప్రజలకు శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమేశ్వరుడి కరుణా కటాక్షాలు ఉంటే అన్ని సిద్ధిస్తాయని తెలిపారు.

మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని పామూరు మండల ప్రజలకు, టిడిపి నాయకులకు , కార్యకర్తలకు ముందుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఘనంగా వివేక విద్యాసంస్థల పదో తరగతి వీడ్కోలు సభ

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
పామూరు పట్టణంలోని కందుకూరు రోడ్డు నందు వివేక విద్యాసంస్థల్లో ఒకటైన వివేక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ , సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జయరామిరెడ్డి ,కల్లూరు రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలని మంచి మార్కులు సాధించి మన స్కూలుకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి భాస్కరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు సూచనలు, సలహాలు, ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, మంచి ర్యాంకులు సాధించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యందు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు డాన్సులు ఎంతో ఆలరించించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 25)
సృష్టిలయకారుడు, మూలాధారుడు, ఆది దేవుడిగా, సర్వజ్ఞుడుగా, భోళా శంకరుడుగా, పరమ శివుడుగా కీర్తింపబడే పరమాత్మయే పరమ శివుడు. ఈ శివరాత్రి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, శివ నామ స్మరణతో పరమేశ్వరుని కొలిస్తే సకల కోరికలు సిద్ధిస్తాయని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు శివరాత్రి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

బోయళ్ల, వరికూటి

(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 25)
పామూరు మండలం, పట్టణ ప్రజలకు టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి వరికుటి చిరంజీవి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు. పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బోయళ్ల నారాయణరెడ్డి, వరికుటి చిరంజీవి ఆకాంక్షించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com